1

# పౌలునుండి సహోదరత్వముతో కూడిన వందనములు

## (ఫిలేమోను 1-3)

ప్రాచీన లేఖలలోను మరియు ఆధునిక ఈ–మెయిల్స్‌లోను వందన వచనాలు అనేవి తరుచూ రచయిత మృధువుగా సందేశాన్ని ప్రారంభించేటటువంటి ఒకే విధమైన పదముల కూర్పు. చదువువారు పత్రిక యొక్క సారాంశములోనికి వెళ్ళాలనే ఉద్దేశముతో ఆతృతతో కొన్ని సార్లు వాటిని తొందర తొందరగా చదువుతారు లేదా విడిచిపెడతారు. ఫిలేమోను పత్రిక ప్రారంభమును నిర్లక్ష్యముగా చదువకూడదు! వాస్తవానికి పత్రిక యొక్క సామాజిక బలము మరియు భావాల తీవ్రత ప్రారంభ వచనాలలోనే బయలుపరచబడింది.

పత్రిక "క్రీస్తు యేసు ఖైదీయైన పౌలును, సహోదరుడైన తిమోతియును మా ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోనుకును" (1 వచనం) అని ప్రారంభమగుచున్నది. "పౌలు" (1 వచనం) అనేది గ్రీకులోను మరియు ఇంగ్లీష్‌లోను మొదటి మాటగా ఉన్నది. యింతకు ముందు "తార్సువాడైన పౌలు"గా (అపొస్తలుల కార్యములు 13:9; 21:39), ఎరుగబడి యున్నాడు, "అన్యజనులకు అపొస్తలుడైన" ఈయన క్రొత్త నిబంధనలో గల పత్రికలలో దాదాపు 13 పత్రికలు వ్రాసిన ఒక క్రైస్తవ మత ప్రచారకుడు. కొన్ని సందర్భాలలో ఈయన పత్రికలు చెప్పగా వేరేవారు వ్రాసారు (రోమీయులకు 16:22), మిగిలిన వాటికై ఆయన తన రచయిత అధికారమును సూచిస్తూ చివరి ముగింపు మాటలను వ్రాసేవాడు (కొలొస్సయులకు 4:18; 2 థెస్సలొనీకయులకు 3:17). ఫిలేమోనుకు, ఈయన తన స్వహస్తాలతోనే లేఖను వ్రాసియుండవచ్చు లేదా 19వ వచనములోని కేవలం వాగ్దానపు మాటలను వ్రాసి యుండవచ్చు.

పౌలు తనను తాను "ఖైదీగా" పరిచయం చేసుకున్నాడు, ఇదే పదము 9వ వచనములో పునరుచ్ఛరించబడినది. ఖైదీయైన ఆయన వారికంటె ఎక్కువగా "చెరసాలలో యుంటిని" అని కొరింథీ పట్టణపు విమర్శకులకు వ్రాసియున్నాడు (2 కొరింథీయులకు 11:23). ఖైదీగా పౌలుకు తరచూ కలిగిన అనుభవము, అపొస్తలుల కార్యములు 23–28లో నమోదు చేసినట్లు తన జీవితపు చివరి నాల్గు సంవత్సరాలలో తాను *పూర్తిగా ఖైదీగా* గడిపినట్లు తెలియజేయబడినది. రోమా పౌరుడిగా, చెరసాలలోని పౌరులు కానివారికంటె పౌలు చాలా మంచిగా ఆదరించబడుటకు అర్హత కలిగినవాడైయున్నాడు (అపొస్తలుల కార్యములు 16:35–39; 22:25–29).

పౌలు రోమా ప్రభుత్వముచే ఖైదీగా చేయబడినప్పటికిని, ఆయన తనను తాను నిజంగా "క్రీస్తు యేసు" యొక్క ఖైదీయైయున్నాడని తలంచాడు. ఆయన తనను తాను "క్రీస్తుతో కూడ సిలువ వేయబడినట్టుగా" పరిగణించుకొన్నాడు (గలతీయులకు 2:20). తాను మరియు తిమోతియు "క్రీస్తు యొక్క దాసులని" (ఫిలిప్పీయులకు 1:1) నమ్మియున్నాడు. ఆయన

యెరూషలేములో బంధించబడి అన్యజనులచేతికి అప్పగించబడునని ఆగబు ప్రవక్త పౌలును హెచ్చరించినప్పుడు, పౌలు తన సహాయకులకు "ఇదెందుకు? మీరు ఏడ్చి నా గుండె బద్దలు చేసెదరేల? నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమే గాక చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 21:13).

"క్రీస్తు యేసు" అను మాట పౌలు ప్రభువును గూర్చి వ్రాసేటప్పుడు వినియోగించే ఒక ప్రియమైన మాట. "యేసు" అనగా "ప్రభువు రక్షించును" (మత్తయి 1:21). యిది దేవుని కుమారునికి జన్మించినప్పుడు ఇవ్వబడిన పేరు. "క్రీస్తు" (హెబ్రీలో "మెస్సీయా") అనగా "అభిషిక్తుడు" అని అర్థము మరియు – ప్రవచించబడిన పాత్రను యేసు సంపూర్తి చేసెను (మత్తయి 16:16). నేడు "క్రీస్తు" మరియు "యేసు" అనే పేర్లు కలిపి లేదా పర్యాయ పదాలుగా ఉపయోగించినప్పటికి, "యేసు" అనేది ఆయన *పేరు* మరియు "క్రీస్తు" అనేది ఆయనకుగల *హోదా*. పౌలు ఆయనను గూర్చి అనేకసార్లు "క్రీస్తుగా," "యేసుగా," "క్రీస్తు యేసుగా," మరియు "యేసు క్రీస్తుగా" మాట్లాడియున్నాడు.

వందన వచనాలలో కనబడుచున్న పదాలవలే, కనిపించని "అపొస్తలుడు" అనే పదము కూడ ఎంతో అర్థముకలది. అనేక సార్లు పౌలు తనను తాను "అపొస్తలుడైన పౌలును"[1] అని పరిచయం చేసుకుంటూ మొదలు పెట్టాడు. అయితే ఈ సందర్భములో అట్లు చేసియుండలేదు. మొదట "ఖైదీనైన" అనే మాట క్రొత్తగా కనిపించినప్పటికిని, పౌలు తనను తాను "అపొస్తలుడిగా" కాక "ఖైదిగా" పరిచయం చేసికొనందులకు త్వరలోనే పాఠకులు ఆయనను అభినందించారు. ఆయన ప్రోత్సహించుటకు సున్నితమైన సమాధానపు స్థితిని కలిగియున్నాడు, మరియు తాను చెప్పేదేదియు ఒక అధికారము కలదిగా, తంత్రముచేసినట్టుగా, లేదా నియంత్రించుచున్నట్టుగా యుండకూడదని జాగ్రత్త పడ్డాడు (14 వచనం). కాబట్టి అటువంటి పనిని ప్రారంభించుటకు పౌలు, "క్రీస్తు యేసు అపొస్తలుడిగా" కాక "క్రీస్తు యేసు ఖైదిగా" తననుతాను పరిచయం చేసుకునుట మేలైన మార్గము. ఫిలేమోను తనయెదుట మేలైనది లేదా ఉపకారము చేసేట ప్పుడు "అది బలవంతము చేతనైనట్టు కాక స్వేచ్ఛాపూర్వకమైనదిగా ఉండవలెనని" పౌలు నిర్ణయించుకొన్నాడు (14 వచనం).

పౌలుతో పాటు ఈ పత్రికను పంపినవారు, "సహోదరుడైన తిమోతియు" (1 వచనం). పౌలు యొక్క రెండవ పరిచర్య ప్రయాణము ప్రారంభమునుండి (అపొస్తలుల కార్యములు 16:1), తిమోతియు ఆయనకు నమ్మకమైన సహకారిగాను మరియు ఆయన దగ్గర శిక్షణలో ఉన్న వ్యక్తిగా ఉన్నాడు. పౌలు యితర చెరలో ఉండినప్పుడు వ్రాసిన పత్రికలలో పౌలు తిమోతి యెడల గల నమ్మకమును గూర్చి ఈ క్రింది మాటలు వ్రాసాడు:

> నేనును మీ క్షేమము తెలిసికొని ధైర్యము తెచ్చుకొను నిమిత్తము తిమోతిని శీఘ్రముగా మీయొద్దకు పంపుటకు ప్రభువైన యేసునందు నిరీక్షించుచున్నాను. మీ క్షేమమువిషయమై నిజముగా చింతించువాడు అతని వంటివాడెవడును నాయొద్ద లేడు. అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసు క్రీస్తు కార్యములను చూడరు. అతని యోగ్యత మీరెరుగుదురు. తండ్రికి కుమారుడేలాగు సేవచేయునో ఆలాగే అతడు నాతోకూడ సువార్త వ్యాపకము నిమిత్తము సేవచేసెను. కాబట్టి నాకేమి సంభవింపనైయున్నదో చూచిన వెంటనే అతనిని పంపవలెనని అనుకొనుచున్నాను (ఫిలిప్పీయులకు 2:19–23).

తిమోతియు పౌలుతో కూడ వందన సమర్పణలో చేర్చబడినప్పటికి ఈ లేఖ యొక్క రచయిత పౌలు గాని తిమోతియు కాదని వెంటనే స్పష్టమగుచున్నది. 4వ వచన ప్రారంభములో పౌలు ప్రథము పురుషుడు బహువచనము ("మేము" మరియు "మనకు") నకు బదులు ప్రథము పురుషుడు ఏక వచనములో ("నేను" మరియు "నా") వ్రాసాడు. "వృద్ధుడను ఇప్పుడు క్రీస్తు యేసు ఖైదీనైయున్న పౌలు" (9 వచనం) ఈ పత్రిక యొక్క ప్రథమ రచయితగా ఉన్నాడు.

ఈ లేఖ యొక్క మొదటి చిరునామదారుడు "ప్రియుడును జతపనివాడునైన ఫిలేమోను" (1సి వచనం). కొలొస్సయులకు వ్రాసిన పత్రికలో "యితడు మీ యొద్దనుండి వచ్చినవాడే" (4:9) అని వ్రాసాడు. ఒనేసిము అను అతని దాసుని గూర్చి వ్రాయబడినప్పటినుండి ఫిలేమోను కొలొస్సీ సంఘము యొక్క సభ్యుడైయుండి యుండవచ్చును. యిది కాక ఫిలేమోను గూర్చి ఏదైతే చెప్పబడెనో అదంతయు కూడ ఆయన పేరుతో గల ఫిలేమోను పత్రికలో వ్రాయబడినది. ఈయన కొలస్సీ సంఘమునకు తన గృహమందు కూడుకొను అవకాశమును యిచ్చిన దాసుల–యజమానియైయున్నాడు. బహుశ ఏదో ఒకసారి, ఫిలేమోను ప్రత్యక్షంగా ఎఫెస్సులోగాని లేదా పరోక్షంగా ఎపఫ్రా ద్వారా పౌలు యొక్క ప్రభావవంతమైన ప్రసంగమును వినిన క్రైస్తవుడైయుండవచ్చును (19 వచనం చూడు). పౌలు ఆయనను మృదువుగా ("మా ప్రియుడును") మరియు మర్యాద పూర్వకముగా ("జతపనివాడునైన") సంబోధించినాడు.

"సహోదరియైన అప్ఫియ" (2ఎ వచనం) సంబోధింపబడిన వారిలో రెండవది. ఆమెను గూర్చి ఖచ్చితముగా తెలియబడిన అంశమేదనగా, ఆమె కొలొస్సీ సంఘములోని ఒక సభ్యురాలు. ఆమె ఫిలేమోనుకు భార్యయా లేదా సహోదరియా అన్నది మాత్రము ఖచ్చితముగా తెలియదు. Theodore of Mopsuestia (A.D. 350-428) ఆమెను గూర్చి ఈ పత్రికలో జ్ఞాపకము చేయుటను గూర్చి యిలా అవలోకించాడు,

> పౌలు ఫిలోమోనుకు మరియు అప్ఫియాకును సమానముగా వందన వచనమును తెలిపాడు. ఆయన ఈ విధముగా చేయుట ఏ విధముగానైనను స్త్రీ మరియు పురుషుల విశ్వాసము మధ్యగల బలములో ఏమాత్రము తేడా లేదు అని సూచించుచున్నది.[2]

చివరిగా, సంబోధనలో చేర్చబడిన మూడవ మరియు ఆఖరి వ్యక్తి "తోటి యోధుడైన అర్ఖిప్ప" (2బి వచనం). ఈయన కొలస్సీ సంఘము యొక్క యింకొక సభ్యుడును మరియు బహుశ ఫిలేమోనుకు మరియు అప్ఫియకు బంధువైయుండవచ్చును. క్రైస్తవుల యొక్క జీవితము మరియు పరిచర్యను గూర్చి మిలటరీ సంబంధమైన అలంకారమును ఉపయోగించుటలో పౌలు ఎటువంటి ఇబ్బందిపడినవాడు కాడు (ఎఫెసీయులకు 6:10–17). "తోటి యోధుడు" అని చెప్పుట ఎవరో ఒకరు ధైర్యసాహసాలతో త్యాగపూరితముగా మరియు విశ్వాసముతో పనిచేసిన వానిని సూచించుటకు ఒక మార్గమైయున్నది.

చివరిగా సంబోధింపబడినది ఒక సంఘమైయున్నది: "నీ యింట ఉన్న సంఘము" (2సి వచనం). పౌలు తనకు మరియు ఫిలేమోనుకు మధ్యగల వ్యక్తిగతమైన విషయాలలోనికి అప్ఫియా మరియు అర్ఖిప్పులను తేవడమేకాక ఆయన ఈ వ్యకితగతమైన పత్రిక మొత్తం సంఘానికి చెందునట్లు వ్రాసియున్నాడు.

"మన తండ్రియైన దేవునినుండియు ప్రభువైన యేసు క్రీస్తునుండియు కృపయు

సమాధానమును మీకు కలుగును గాక" (3 వచనం) అనునది పౌలు లేఖలో శుభములు తెలిపే తన ఆనవాలు. "కృప" అనునది దేవుని యొక్క ఉచితమైన బహుమానమైయుండి రక్షణను తెచ్చునదైయున్నది (ఎఫెసీయులకు 2:8), మరియు "సమాధానము" అనేది క్రీస్తు ద్వారా క్రైస్తవులు దేవునితో గల సంబంధాన్ని గూర్చిన వర్ణన (రోమీయులకు 5:1).

యిక్కడ ప్రత్యేకమైన ఆసక్తికరమైన విషయమేమనగా, యేసు క్రీస్తుకు హోదాగాగల "ప్రభువు" అనుమాట. ఈ పత్రికతో చాలా దగ్గర సంబంధం గల కొలొస్సీ పత్రికలో[3] పౌలు యజమానికిని మరియు బానిసకు మధ్యగల సంబంధాన్ని గూర్చి వివరించాడు. ఆ సందర్భములో పౌలు "ప్రభువు" (κυ΄ριος, *kurios)* కొరకై గ్రీకు నామవాచకాన్ని "దాసుని యొక్క యజమాని" మరియు "ప్రభువైన క్రీస్తు" అని అర్థమిచ్చుటకు ఉపయోగించాడు.

> దాసులారా, మనుష్యులను సంతోషపెట్టువారైనట్టు కంటికి కనబడవలెనని కాకా, *ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణగలవారై,* శరీరమునుబట్టి మీ యజమానులైనవారికి అన్ని విషయములలో విధేయులైయుండుడి. *ప్రభువువలన* స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక *ప్రభువు నిమిత్తమని* మనస్ఫూర్తిగా చేయుడి, మీరు *ప్రభువైన క్రీస్తునకు* దాసులైయున్నారు
> ...
>
> *యజమానులారా,* పరలోకములో మీకును *యజమానుడున్నాడని* యెరిగి, న్యాయమైనదియు ధర్మానుసారమైనదియు మీ దాసులయెడల చేయుడి (కొలొస్సయులకు 3:22–4:1; నొక్కి చేర్చబడింది).

పౌలు దాసుని–యజమానికి తన యొక్క దాసుని తరపున విన్నవించుటకు సిద్ధపడగా యజమానులు మరియు దాసులు యిద్దరు కూడా "ప్రభువైన యేసుక్రీస్తు" యొక్క అధికారమునకు లోబడియున్నారనే మాటను జ్ఞాపకము చేయుట సరియైనది మరియు గమనించదగిన విషయము.

## వాక్యమును ప్రకటించుట

### "ఈ వారము రెండు లేఖలు వచ్చాయి"

చాలామట్టుకు క్రొత్త నిబంధనలోని లేఖలన్నియు కూడ సంఘము కూడినప్పుడే చదువబడినాయి (కొలొస్సయులకు 4:16). ఆ ఊహతో తుకికు మరియు ఒనేసిము యిద్దరు కూడ రెండు లేఖలతో ఆదివారము కొలస్సీ సంఘమునకు వచ్చియుండుటను ఒకసారి ఊహించుకొనండి. మొదటి లేఖ మొత్తము సంఘానికైన సాధారణ లేఖయైయుండగా రెండవది నేరుగా ఎవరి యింటియందైతే సంఘము క్రమము తప్పకుండ కూడుకొనుచున్నదో క్రైస్తవుడైన ఫిలేమోనుకు వ్రాయబడింది.

బహుశ దాసులు మరియు దాసుల–యజమానులు యిద్దరు కూడా ఆరాధన కొరకు ఆ సాయంత్రము కూడుకొనియుండవచ్చును. చాలా కాలము ఫిలేమోను వద్దలేకుండా వెళ్ళిపోయిన బానిస లేదా దాసుడు అక్కడికి చేరుకోగానే వెంటనే ఆ చిన్న సంఘములో గుసగుసలు మొదలైయుండవచ్చు, ఫిలేమోను యింటివద్దకు జనము చేరుకొనుటను బట్టి వత్తిడి పెరిగియుండవచ్చు. అందరు అక్కడ యుండగా, ఫిలేమోను లేచి నిలబడి తన సైగతో

అందరిని నెమ్మది పరిచాడు. తుకికు రోమానుండి మన ప్రియుడైన పౌలును గూర్చిన సమాచారము తెచ్చాడని అక్కడున్న సంఘానికి తెలియజేసి, అందరి దృష్టిని పౌలువైపునకు త్రిప్పినాడు.

తుకికు, పౌలు ఎలా ఉన్నాడు, ఆయన ఆరోగ్యము బావుందని, ఆయన యొక్క ఆత్మ బలముగాయున్నదని, మరియు ఆయన జీవిత పరిస్థితులు సహింపదగినవిగాయున్నవని పౌలును గూర్చిన సమాచారము చెప్పుట మొదలుపెట్టాడు. తుకికు పౌలును గూర్చి ఈ మాటలు చెప్పిన తరువాత ఆయనతో తెచ్చిన రెండు లేఖలలోనుండి మొదటి దానిని బయటికి తీసాడు. చదవటం మొదలుపెట్టాడు. తప్పకుండా సంఘమంతయు కూడ పౌలు వారికిచ్చిన గౌరవమునుబట్టి చిరునవ్వు నవ్వియుండవచ్చు. పది సంవత్సరాల క్రితం కొలస్సీలో ఒక్క క్రైస్తవుడు కూడ లేడు. ఆ పరిస్థితి పౌలు గొప్ప పట్టణమైన ఎఫెసీలో వాక్యము బోధిస్తు ఉపదేశించుటకు ముందు ఉన్నది. ఎఫెస్సు అనునది వారి లైకస్ లోయలోని వారి పట్టణానికి ఒక వారము నడక దూరములో ఉంది. ప్రజలు వ్యాపారము పని పై ఎఫెస్సుకు వెళ్ళివస్తుండేవారు. ఆ విధంగా సువార్త ఆ దేశమంతయు వ్యాపించి ఉండవచ్చు. లవొదికియా సమీపములో ఒక సంఘము ప్రారంభించబడింది, అటు తరువాత ఒక రోజు ఎపఫ్రా అను ఒక మనుష్యుడు ప్రభువైన యేసు క్రీస్తును ప్రకటిస్తూ కొలస్సీకి చేరుకున్నాడు. అంతకు చాలా కాలం క్రితమే కొలస్సీలో చాలా మంది క్రైస్తవులున్నారు; మరియు వారు ఫిలేమోను యింట ప్రతి ప్రభువు దినమున కూడుకొనుట ప్రారంభించారు. అనేకమంది కొలస్సీ సంఘస్తులు పౌలును ఎఫెసీ పట్టణములో కలుసుకొనిరి కానీ పౌలు మాత్రము వారిని వారి పట్టణములో కలుసుకొనలేక పోయాడు. అయినప్పటికి, ఈ క్రైస్తవులు పౌలును బాగుగా ఎరగినట్లు భావించిరి, ఆయన వారందరిని తన లేఖలో పలకరించిన దానినిబట్టి వారు చిరునవ్వు చిందించిరి.

తరువాత 30 నిమిషాల పాటు సంఘమంతయు కూడ తుకికు చదువుతున్న లేఖలోని ప్రతిమాట మనఃపూర్తిగా ఆలకించిరి. ఆయన వారికి క్రీస్తు యొక్క గొప్పతనాన్ని; లోకములో ఏదియు ఆయనకు ఏవిధముగా సాటిరాదో వారికి జ్ఞాపకము చేసాడు. ఆయన ఆ విధముగా లేఖను చదువుట కొనసాగిస్తుండగా, అంతకు కొద్దికాలము క్రితమునుండియే వారు పోరాడుచున్న ఆత్మీయ సందేహమంతయు ఆవిరై పోయింది. క్రీస్తును గూర్చి వారికి కలిగియున్న స్పష్టమైన దృష్టి వారిపై ఆ ప్రభావాన్ని చూపినది. పౌలు వారిని తనకంటె ఎక్కువ ప్రభువుతో నూతనమైన ఉన్నత సహవాసమును కలిగియున్నారని పొగడిన వెంటనే, ఆయన “సువార్త ప్రకటించుట మాని, అనవసరంగా జోక్యం చేసుకొన” ప్రారంభించాడు అని ఒక సువార్తికుడి చెప్పాడు.

భార్య భర్తలు, తల్లిదండ్రులు పిల్లలు అని పౌలు వారిని ఉద్దేశించి మాట్లాడుట ప్రారంభించగానే పరిస్థితి వికారముగా మారిపోయింది. ఏది ఏమైనప్పటికి చదువుతున్నవాని నోటిలోనుండి దాసులు మరియు వారి యజమానులను గూర్చిన పౌలు వారికి వ్రాసిన మాటలు రాగానే అక్కడ ఒక అసౌకర్యకరమైన పరిస్థితి ఏర్పడింది. దాసులు మరియు యజమానులు యిద్దరును ఆ గదిచుట్టూ నిలబడియుండిరి. వారు వారి యొక్క తర్కమునుబట్టి ప్రత్యేక పరుచబడకూడదు. అయినను ఎవరు దాసులు, ఎవరు యజమానులు అనేది అందరికి తెలుసును. బహుశ ఏ ఆదివారమందైనా అది నిజమైయుండొచ్చు, కానీ ఈ ఆదివారము

వారియొక్క తెలివి ఎప్పటికంటే ఆసక్తికరముగా యుంది; ఎందుకనగా ఒనేసిము ఎవరికి చెప్పకుండ అక్కడనుండి చాలా రోజులు కనబడకుండా వెళ్ళాడు, మరియు అందరు కూడ ఆయన యజమానియైన ఫిలేమోను ఆయన పట్ల ఏ విధంగా వ్యవహరిస్తాడో చూడాలని అందరు ఆసక్తితో చూస్తున్నారు.

బానిసత్వమును గూర్చి పౌలు యొక్క మాటలు సామాజిక వ్యవస్థకు సంబంధించినవి కావు లేదా రోమా ప్రభుత్వము చేయవలసినదానిని గూర్చి కాదు కానీ దానికి బదులు అది, క్రీస్తులో క్రైస్తవుల యొక్క సంబంధము, అతను లేక ఆమె యితరులతో ఏవిధముగా సంబంధము కలగియుండవలెను అనుదానిని గూర్చిన ఆచరణ యోగ్యమైన మాటలు. పౌలు అతి సున్నితమైన అంశమైన బానిసత్వమును గూర్చి ప్రస్తావించగానే సంఘమంతయు నేలవైపు చూస్తూ, వారి గుండె వేగముగా కొట్టుకొనుటను ఊహించండి. పౌలు ప్రభువును సేవించుటను గూర్చిన ప్రతిఫలము, పర్యవసానములు, మరియు నిష్పక్షపాతమును గూర్చి మాట్లాడాడు. దేవుని దయతో అతి క్లిష్టమైన భాగము ముగింపునకు వచ్చినది. తుకికు ఆవిధంగా ప్రార్థనను గూర్చి చదువుతూ పౌలునుండి వ్యక్తిగతమైన వందన వచనమును తెలుపుతూ ముగించగానే అందరు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

అయినను, మిక్కిలి “చెడ్డదైనది” యింకను రావలసియున్నది. “కృప మీకు తోడైయుండునుగాక” అని ముగించగానే బహుశ తుకికు యింకొక చర్మపు కాగితమును తీసి మరల చదువుట ప్రారంభించియుండవచ్చును. రెండవ లేఖ యొక్క మొదటి మాటతో, వినువారు పౌలు కొలస్సీ సంఘములోయున్న సమస్యతో ముగించియుండలేదని గ్రహించిరి. ఎవరి యింటనైతే సంఘము కూడుకొనుచున్నదో “ఫిలేమోను” అను ఆ వ్యక్తి పేరు చెప్పుతూ మొదలు పెట్టి తరువాత ఆయన అప్ఫియా, మరియు అర్ఖిప్పు అను ఫిలేమోను యింటిలోని వారికి జ్ఞాపకము చేసాడు. సంఘ సభ్యులందరు ఎవరిదో వ్యక్తిగతమైన లేఖ చదువుతున్నట్టుగా లేదా ఎవరిదో వ్యక్తిగతమైన సంభాషణ వింటున్నట్టుగా అనుకొనుట మొదలు పెట్టిరి.

సంబోధనలో జ్ఞాపకము చేయబడిన పేర్లలో చివరి పేరు ఒక వ్యక్తికి చెందినది కాదు; అది “మీ యింటనున్న సంఘము.” దానిలో యౌవ్వనస్థులు, మరియు వృద్ధులు, దాసులు మరియు వారి యజమానులు, ధనికులు మరియు పేదవారు. స్త్రీలు మరియు పురుషులు అందరును ఉన్నారు. ఎందుకనగా ముందున్న సమస్యను ఎదుర్కొనుటకు అందరూ ఒక చోటకు చేరుటకు ఆహ్వానించబడ్డారు. ఆ రోజు సంఘము యింతకు ముందెన్నడును లేని విధముగా ఒక కుటుంబమువలె యున్నది. తుకికు రెండవ లేఖ చదువుట ముగించే సమయానికి సహోదరి మరియు సహోదరులుగా ఉంటూ క్రైస్తవ సహవాసమును పంచుకొనుటను గూర్చిన మాటలు వాస్తవాలైనవి. దాసుని-యజమానికి పారిపోయిన దాసుని గూర్చి చెప్పారు, మరియు సంఘమంతయు కూడ ఈ విషయంలో సహకరించవలసినదిగా కోరబడ్డారు. విశ్వాసమనేది వ్యక్తిగతమైనప్పటికిని, స్వకీయమైన విషయం కాదని ఆ లేఖను విన్న ప్రతి క్రైస్తవుడు ఆ దినమున గ్రహించిరి. వాస్తవానికి సంఘమనేది ఒక కుటుంబము – మరియు కుటుంబముగా ఉంటూ దానిలోని సభ్యులు వారి విశ్వాసమునకు ఎదురగు సమస్యలను వారు కలిసి ఎదుర్కొన బద్ధులైయున్నారు.

## ఇది కేవలము నీ గూర్చి మాత్రమే కాదు!

ఫిలేమోను మరియు ఒనేసిము మధ్యగల ఒత్తిడి నేటి సమకాలీన సంఘ ఏర్పాటుకు సమాంతరముగా యుండు ఒక విధమును ఉదహరిస్తూ స్టాన్లీ హర్వాస్ మరియు విలియం విలిమన్ ఒక అద్భుతమైన కథను చెప్పాడు. టామ్ అను ఒక భగ్న హృదయుడైన వ్యక్తి ఒక త్రాగుబోతు వనితయైన సూకు వివాహం చేయబడినాడు. ఒక రోజు ఆయన తన భార్య మళ్ళీత్రాగిందనే వార్తతో వారి సువార్తికులని పిలిపించాడు. ఆ వ్యక్తి చాలాసార్లు అనేక సంవత్సరాలుగా ఆమెను స్వీకరిస్తున్నాడు, కానీ ఈసారి ఆమెను స్వీకరించుటకైనను ఆమెతో కలిసియుండుటకైనను కోరిక లేకుండినవాడైయున్నాడు. ఆయన నిరీక్షణ మరియు ఓపిక రెండిటిని కోల్పోయాడు.

దంపతుల బైబిల్ తరగతి సభ్యురాలైన ఆలిస్ తరువాత రోజున సూ యొక్క త్రాగుడును గూర్చి, టామ్ యొక్క నిరాశ, ఆ జంట నడుమ కలతపడిన వివాహమును గూర్చి మాట్లాడుటకు ఆ సువార్తికుని పిలిచింది. అనేక సంభాషణల కొన్ని నిమిషాల తరువాత, ఆలిస్ ఈ సమస్యను గూర్చి ఏదో నన్ను ఎంతగానో ఇబ్బంది పెడుతుందని ఆమె సువార్తికునితో చెప్పింది. అది ఏమిటని ఆమెను అడిగినప్పుడు ఆమె "ఆయన వంటరిగానే ఈ సమస్యను ఎదుర్కొవాలనుకోవటం నన్ను ఇబ్బంది పెట్టిందని" ఆమె సమాధానమిచ్చింది. బైబిల్ తరగతులు దంపతులకు తప్పక సహకరించాలని సూచిస్తూ ముందుసాగింది: "మనము వారికి సహాయం చేయాలనుకుంటున్నామని మనము టామ్‌కు తెలియపరచాలి. భోజన వసతుల గురించి శ్రద్ధ తీసుకొనవచ్చును. మనము వారి పిల్లలకు సహకరించగలము. మనము ఇవన్ని వారికొరకు చేయగలమని తెలియపరచాలి. అందులో ఏ సమస్యలేదు. ఇదికాక క్రొత్తగా త్రాగుబోతులకు ఒక వైవిధ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. మనము దానికొరకు సగం డబ్బును చెల్లించగలము ..."[4] "సువార్త మన వద్దనుండి - దయ, వాగ్దానము నెరవేర్పు, పిల్లలను భరించుట, స్పష్టపరచుట ఏదీ కూడ మనం ఒంటరివారుగా యున్నప్పుడు మనవద్దనుండి ఆశించదు - మనము ఒక కుటుంబముగా ఉంటూ, టామ్‌వంటి సామాన్యమైనవారు పరిశుద్ధులుగా యుండునట్లు చేసిన కాలనీవలె ఉందుము"[5] అని Hauerwas and Willimon సరిగా చెప్పారు.

వ్యక్తివాదం నేడు సంఘమును భయపెడుతున్న ఒక పెద్ద సమస్యతో కూడిన సంస్కృతి. సంఘమువంటి కుటుంబములో ఎవరైనా సమస్యలతో మరియు సవాళ్ళతో ఇబ్బంది పడుతూ ఎవరైనా ఒకరి ప్రశ్నార్థకమైన ప్రవర్తన గూర్చి అడిగినప్పుడు క్రైస్తవుల నోట తరచూ వినబడే మాట "ఇది మా సొంత విషయం దీనిలో మీకు సంబంధము లేదు." "నేనెవరిని బాధించుట లేదు" మరియు "ఇది నా జీవితం" ఈ రెండు అదే విధమైన ఆత్మ కలిగినవారు స్పష్టపరచే విషయాలు. మన సంస్కృతిలో ఈ ప్రకటనలు లేదా మాటలు చాలా సహజముగానే అంగీకరించబడతాయి గనుక క్రైస్తవులు కొన్నిసార్లు వారి క్రైస్తవ విశ్వాసాన్ని ఎదిరించుచున్నారని మరచిపోతారు.

సంఘమనేది మనలను నియంత్రించే పూజా పద్ధతివంటిది కాదు, కానీ అది మనలను ప్రోత్సహించేటటువంటి ఒక కుటుంబమైయున్నది, కొన్నిసార్లు ఎదిరిస్తుంది, మరియు ఎల్లప్పుడు ప్రేమిస్తుంది. ఒక క్రైస్తవుడు పాపములో పడినప్పుడు లేదా నిరాశకు గురియైనప్పుడు, వారికి సంబంధించిన క్రీస్తు సహోదరి సహోదరులు ఆ వ్యక్తికి ఆ సమస్యను జయించునట్లు ఏదైతే

చేయవలెనో అది తప్పక చేయవలెను. “మీ జీవితమనేది మిమ్మును గూర్చినది మాత్రమే కాదు!” అని ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక నేటి క్రైస్తవులకు జ్ఞాపకము చేయుచున్నది.

---

సూచనలు

[1]రోమీయులకు 1:1; 1 కొరింథీయులకు 1:1; 2 కొరింథీయులకు 1:1; గలతీయులకు 1:1; 1 తిమోతి 1:1; 2 తిమోతి 1:1; తీతు 1:1 చూడు. [2]Theodore of Mopsuestia, quoted in Peter Gorday, ed., *Colossians, 1-2 Thessalonians, 1-2 Timothy, Titus, Philemon*, Ancient Christian Commentary on Scripture (Downers Grove, Ill.: InterVarsity Press, 2000), 311. [3]అదే ఆదివారము, అదే సంఘమునకు ఫిలేమోను పత్రికతోపాటు కొలస్సీ పత్రికను కూడ చదివివుండవచ్చు. [4]Adapted from Stanley Hauerwas and William H. Willimon, *Resident Aliens* (Nashville: Abingdon Press, 1989), 135. [5]Ibid., 136.